# విడిపోయిన ధాంపత్యం

(కథానిక)

"ఇంకేముంది? రేపే నోటీసివ్వబోతున్నాడు. ఎవరివైపు న్యాయముందని నీ అభిప్రాయం?" అన్నాడు రూముమేటు రామారావు.

"ఏమో! అంతా గజిబిజిగావుంది" అన్నాను మాగన్నుగా.

రామారావు తన అభిప్రాయం ఏదో చెపుతోనే వున్నాడు. కాని నాకు వినపడడంలేదు.

* * *

"నేనేనండీ హనుమంతరావును" అన్నాడు ఆ వచ్చిన పెద్దమనిషి - ఆరిపోయిన బీడీ నోట్లో పెట్టుకొని అగ్గిపెట్టెకోసం నావైపు చేయిచాచి.

"అయితే విశేషం?" అన్నట్లు చూశాను ఆయనవైపు.

"మరేం లేదు. న్యాయం చెప్పండీ. ఈ ప్రబుద్ధుడికి పెళ్ళిచేసి నానాతిప్పలూపడి ఎట్లాగో ఆ బి. కాం. కాస్తా అయిందనిపించాను. కొడుకులాగా చూచుకొన్నాను. చూడండీ నాకు ఎనిమిదిమంది ఆడపిల్లలు. ఈ కరువుకాలంలో ఎట్లా ఇదవుతున్నానో ఆ పరమాత్మునికే ఎరుక. ఏమీ లేదు. ఇద్దరు పిల్లల్ని నీవద్ద ఉంచుకోమన్నాను. ససేమిరా విన్నాడు కాదు, కాస్తనా విశ్వాసం లేదు. ఉపాధ్యాయుల కష్టాలు మీకేం వివరించదగిన వాణ్ణి కాదు. అంతా మీకు తెలిసిందే. ఇటువంటప్పుడు భార్యనుమాత్రం ఏం సుఖపెడతాడని మమ్మల్ని నమ్మమంటారు చెప్పండి. ఏమండీ! బెల్లంకొట్టిన రాయిలా మాట్లాడరేం?" అన్నాడు.

"అవును మీరు చెప్పింది సబబుగానే వుంది" అన్నానో లేదో నేనిచ్చిన అగ్గిపెట్టె తిరిగి యివ్వకుండానే సెలవు తీసికొంటూనంటూ వెళ్ళిపోయాడాయన.

గాజులు గలగలా మన్నాయి. తలెత్తి చూచేసరికి చంకలో ఒక పిల్లవాడూ, చెయ్యి పట్టుకొని యింకొకడూ (కడుపు ఉండవలసిన దానికన్నా కాస్త ఎత్తుగావుంది అదేమో) ఉన్న ఒక స్త్రీమూర్తి ప్రత్యక్షం అయింది.

"ఎవరమ్మా నీవు?" అన్నాను.

"మీ స్నేహితుడు లక్ష్మణరావుకు నా కూతుర్నే నండీ యిచ్చింది. ఇప్పుడు మీతో మాట్లాడి వెళ్ళింది మావారే. మీకేమన్నా కోపం వస్తుందేమోగాని యీ మగజాతికున్న తెగులే యిది. పెళ్ళి చేసేగానే సరా? మగవాళ్ళకేం తెలుస్తుంది చెప్పండి. పిల్లలతో బాధపడలేక చచ్చేది మేము. సరే, ఇంతకీ అసలు సంగతి. మా లక్ష్మణరావును మేము సరిగ్గా చూడలేదనే కదూ అతగాడికి మామీదా, మా పిల్లలమీదా కోపం? మా పరిస్థితిలో ఉన్న మరెవ్వరైనా ఇంతకన్న చేయగలరా? ఇక మాట మర్యాద అంటారా బులుబుచ్చికపు మాటలు మాకు చేతకావు. అల్లుడయ్యేదీ ఎవరయ్యేదీ కరాకండిగా స్పష్టాగ్రహమే మా కలవాటు. నేర్చుకుందా మనుకొన్నా మాకు రాదది నిజం చెప్పొద్దూ? మేమేదో తనను కాళ్ళు పట్టుకొంటా మనుకు మనుకున్నట్టుంది. అదంతా కల్ల. ఏనాటికైనా మా కాళ్ళే పట్టుకొంటాడు. బహుభార్యానిషేధ చట్టం సంగతి మీకు తెలిసిందేగదూ. ఏదో ఆ అయ్యదేవర పంతులుగారి పుణ్యమా అని ఇంత బలమైనా మాకేర్పడింది. లేకుంటే ఈ పాటికి ఇతగాడు మమ్మల్ని ఎన్ని చెరువుల నీళ్ళు తాగించేవాడో!" నేనేదో ప్రశ్నించబోతున్నట్టు గ్రహించినటుంది. కాస్త ఆగిందామె.

"మీరు చదువుకొన్నారా?" అన్నాను మాటలవైఖరినిబట్టి.

"ఎప్పుడో వెనక ట్రైనింగయ్యాను. మూడేళ్ళవరకూ నౌకరీకేనే వున్నాను. ఈ మాయదారి సంతానం ఇంతమంది అవుతారని తెలిస్తే మొదట్నించీ పనిచేస్తూ ఉండేదాన్నే. ప్రస్తుతం అఘోరిస్తున్నాను నేనుగూడా. అయినా యీ కాలంలో ఏ మూలకు చెప్పండి. ఈయనమటుకు

ఈయన—అంటే మా ఆయన—ఆనాడు నేను ట్రైనింగు చదువుతున్నానంటే మహా విసుక్కున్నాడు. ఇప్పుడో "ఏదో చదవటమే మంచిదయిందిలేవే" అంటున్నాడు. అందువల్లనే అమ్మాయిని మా అక్కయ్యదగ్గిర చేర్పించాము. ఈ సంవత్సరం స్కూలుఫైనలు కాస్తా గట్టెక్కి ట్రైనింగయితే దాని మానాన అది బతుకుతుంది. అసలు విషయం చెపుతున్నాను. ఇతగాడి చూపంతా వాళ్ళతమ్ముళ్ళపైనా చెల్లెళ్ళపైనా తప్ప మేముఇంత అవస్థ పడుతున్నాం అన్న మాటైనాలేదు. ఇది న్యాయమేనా చెప్పండి" అంది. నా సమాధానం వినిపించుకోకుండానే "ఒకటేగోల. పాడుగోల. ఎక్కడికొచ్చినా." అంటూ "వస్తానండీ" అని ఆమె వెళ్ళిపోయింది.

నిజమే. స్త్రీలు వాళ్ళ భవిష్యత్తు సంగతి వాళ్లుఆలోచించుకోవడం అవసరమే అనుకొంటూ ఉన్నాను.

పొగాకువాసన గుప్పుమనికొట్టింది. చూద్దును గదా - ఒక ముసలాయన దగ్గుకుంటూ వచ్చాడు. "ఏం తాతా! ఎవరునువ్వు?" అన్నాను.

"నేనే లక్ష్మడి నాయన్ను. ఇంకెక్కడన్నా చేసికొంటే కాస్తోకూస్తో కట్నం వచ్చేది. కట్నం తీసుకోడం తప్పని యీసంబంధం చేసుకొన్నాడు మావాడు. ఇటు మా పరిస్థితి చూద్దామా మీకు తెలియందికాదు. ఏడుగురు పిల్లలు. ఇద్దరు వెధవలూ ఉద్యోగం చేస్తున్నారన్న మాటేగాని, వాళ్ళ తల్లిమెడలో నల్లపూసలు మినహాయించి మరేంలేవు. దినదినగండం నూరేళ్ళాయుష్షుగా వుంది మాపని. ఇప్పుడుచూడారూపింత? ఇంతగా చిన్నతనాన్నించీ, కనీ పెంచి పెద్దవాళ్ళను జేసిన మమ్మల్ని వదలి తమల్ని పైవేసికోవాలట. ఇదీ వాళ్ళ ఆలోచన. ఏదో ఇంతకూ మావాడు గుణం కలవాడు కాబట్టి సరిపోయింది. లేకుంటే యీ ముసలితనంలో నా పాట్లు పాట్లుగావు. అన్నట్లు అడగడంమరచాను. మీరంతాకలసి వాడిచేత ఏదో నోటీసిప్పిస్తున్నారంటనే? ఏం లాభం నాయనా—వచ్చినా అదొక్కర్తేరాదు. వెంట మరిద్దర్నేసికొస్తుంది. ఇలాంటప్పుడు లేకపోతేమట్టుకేం నాయనా ఇప్పటికే సతమతమవుతున్నాం. ఏమంటావ్?" అంటూ ఒక్క దమ్ము పీల్చి ఆ పొగకాస్తా నా మొహాన వదిలాడు.


# ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్

(స్థాపితము : 1923)

హెడ్డాఫీసు : మచిలీపట్టణము

చెల్లింపబడిన మూలధనము, రిజర్వులు కలిసి మొత్తం } రూ. 39,06,000

అమలులోనున్న వ్యాపారము మొత్తం రూ. 6,00,00,000 లకు మించినది.

చైర్మన్ :
శ్రీ ఎస్. ఆర్. వై. శివరామ ప్రసాద్ బహద్దూర్ గారు,
చల్లపల్లి రాజాసాహెబ్.

డెప్యూటీ చైర్మన్ :
శ్రీ కె. సుబ్బారావు నాయుడుగారు,
మచిలీపట్నం.

మేనేజింగ్ డైరెక్టరు :
కాడేపల్లి శ్రీరాములుగారు.

మద్రాసు బ్రాంచి 322-23, లింగిశెట్టి వీధి.

త్యాగరాయనగర్ ఆఫీసు :
87 పాండీ బజారు, త్యాగరాయనగర్.

మైలాపూరు ఆఫీసు :
77, కచేరీ రోడ్డు, మైలాపూరు.

ఉత్తర సర్కారులందంతటనూ, రాయలసీమలోనూ బ్రాంచీలు సబ్ ఆఫీసులూ కలవు.

అన్ని రకముల డిపాజిట్లు ఆకర్షణీయమైన వడ్డీరేట్లకు తీసుకొనబడును.

అన్ని రకములు బ్యాంకింగు వ్యాపారములు చేయబడును.

వివరములు బ్యాంకు యొక్క ఏ ఆఫీసులోనైనను తెలిసికొనవచ్చును.

## ఇ. రామచంద్రమూర్తి

ఎం. ఏ., సి. ఏ. ఐ. ఐ. బి.
జనరల్ మేనేజరు.

"నీవు చెప్పేదాంట్లోనూ సబబు కనిపిస్తోంది తాతా" అన్నాను.

"అద్గదీ" అంటూ ముసలాడు వెళ్ళిపోయాడు.

మనుషులు మాత్రం కనపట్టంలేదు. గొంతులు మాత్రం వినిపిస్తున్నాయి. ఆనవాలు పట్టాను. ఒకటి లక్ష్మణరావుది. రెండోది అతని భార్యది.

ఒకటో గొంతు: అప్పుడు వరదరాజస్వామి సన్నిధిని గూడా దేముడిమీద ఒట్టేసి చెప్పావ్ వస్తానని, గుర్తుందా?

రెండో గొంతు: అవును గుర్తుంది. మర్చిపోలేదు. ఏంచేస్తాను? తల్లి తరువాత దైవమన్నారు కదా! మా అమ్మ అందుకు ఒప్పుకోందే?

ఒ. గొ: మీ అమ్మావాళ్లమాట నావద్దఎత్తకు నీవు చదువుకుంటే నా అభ్యంతరం ఏమీలేదని చెప్పానుగా.

రెం.గొం: అదిసరే. మాతమ్ముళ్ళమాట. 'అమ్మా! పెద్దదానివి. కొడుకువైనా కూతురివైనా నీవే గదా మాకు. చిన్నతనంనుంచీ పెంచిన మామాట వినాలా? ఇవాళ వచ్చి అధికారం చలాయించే వాడి మాటా?' అన్నది మా అమ్మ. అదంతా ఎందుకు? వాళ్లిద్దర్నీ దగ్గర్నే పెట్టుకొందాం. నాకు చదువు లేకపోయినా యిష్టమే. ఇంటి దగ్గర్నే పెట్టుకొందాం. నాకు చదువు లేకపోయినా యిష్టమే. ఇంటి దగ్గిర అమ్మా, నాన్నా పడే దరిద్రం చూస్తే నా పేగులు తరుక్కుపోతున్నాయి. ఏమంటావ్?

ఒ. గొం: "మీ అమ్మా, నాన్నా సంగతి నీవు చూశావుగానీ, మాఅమ్మా నాన్నా సంగతో? ఇంకా మీ తల్లిదండ్రులు కొద్దోగొప్పో సంపాదిస్తున్నారు. మావాళ్లో! అప్పటికీ ఒక సంవత్సరం పాటు మిగిలిన నా లు గు రా ళ్లూ మీవాళ్లకే ఇస్తినిగా. మధ్యాహ్నం పూట కాస్త కాఫీ తాగుతున్నానని మీ అమ్మ నన్నన్న మాటలు గుర్తున్నాయా? కాలేజీకి చద్దన్నం మూటకట్టి యిచ్చింది గుర్తుందా? ఏ యింటి అల్లుడికన్నా ఇట్టి సత్కారం చరిత్రలో జరిగిందా? పోనీ కనీసం మాటలన్నా సరిగ్గా మాట్లాడేదా? తల్లి, దండ్రు లంటే గౌరవంఉండాల్సిందే. కాదనను. కాని సభ్యత తెలియనివాళ్ళయినప్పుడు వాళ్ళ మీద మమకారం దేనికుండాలి? అదీకాక ఇవతల మనకే శక్తిలేక అఘోరిస్తూంటే పైన తమ పిల్లల బరువు గూడా ఎక్కడ మోయగలం? చెప్పు?

రెం. గొం: నీ మాటలు నీకు బాగుండొచ్చు. కాని ఎవరన్నా వింటే నవ్విపోతారు. మీ నాయన మంచివాడేం పాపం? ఈ పేద సంబంధం పనికిరాదని పెళ్లికి గూడా రాకపోయెనే. కాకిపిల్ల కాకికి ముద్దు. మావాళ్ళకు వ్యతిరేకంగా నేను నడిచి బ్రతకలేను. మీవాళ్ళకు వ్యతిరేకంగా నీవూ నడవలేవు. ఇక విడాకులంటావా? నీవంటే నా కిష్టమే. ఏనాటికైనా నా జీవితంలో మరో పెళ్లి చేసుకోను. భారత నారి ఆదర్శంలో నాకు విశ్వాసముంది.

రెం: గొం: ఇంతకీ నేనేనా నీవంటే యిష్టం లేని వాణ్ణి? నేను నిన్ను ఆదర్శంకోసం చేసికొన్నాను. నీ యంతట నువ్వే ఏమన్నా విడాకులిస్తే తప్ప నా చేతులారా ఆ పని చేయను.

వాళ్ళ సంభాషణ సారాంశం నాకేమీ అర్థం గాలేదు. "నోటీసెందుగ్గానిస్తున్నాడో లక్ష్మణరావు" అని అడుగుదామని, "ఏమండీ లక్ష్మణరావుగారూ! నోటీసువల్ల మీరు పొందగోరే ప్రయోజనం?" అన్నాను.

* * *

ఆ మాటలు బైటికి వినబడ్డాయి గామోసు.

"ఏ ం రో య్! కలవరిస్తున్నావ్" అంటూ రామారావు వీపు తట్టతూ అరిచాడు. కళ్లు తెరచి చూచేసరికిరామారావింకాచదువుతోనేవున్నాడు.

"ఇంకా చదువుతోనే వున్నావట్రా" అన్నా నన్ను నేను తమాయించుకొని.

---

పెళ్లి అయిన స్త్రీలూ, పురుషులూ, సాంసారిక జీవితంలోని బాధల్ని గురించి మాటాడతారు. కన్యలూ, బ్రహ్మచారులూ-వాటిని అనుభవిస్తారు.—కాలిన్స్

* * *

అనుకూలవతియైనభార్యతో కాపరం తుపానునుండి కాపాడే యిల్లువంటిది. ప్రతికూలవతియైన స్త్రీతో కాపరం యింట్లోనే తుపానువంటిది.—జె. పి. సెన్